السنّة النبوية وعلومها
www.sunnah.global

“(తీర్పు దినమున) మృత్యువు నల్లని తల , తెల్లని శరీరం కలిగిన ఒక గొర్రెపోతు రూపంలో తీసుకు రాబడుతుంది

అబూ సయీద్ అల్ ఖుద్రీ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం : రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు : “(తీర్పు దినమున) మృత్యువు నల్లని తల , తెల్లని శరీరం కలిగిన ఒక గొర్రెపోతు రూపంలో తీసుకు రాబడుతుంది . అపుడు పిలుపునిచ్చు వాడొకడు ఎలుగెత్తి “ఓ స్వర్గవాసులారా !” అని పిలుపునిస్తాడు . అపుడు వారు తమ మెడలను సారించి అతని వైపునకు జాగ్రత్తగా చూస్తారు . అతడు “ఇదేమిటో మీకు తెలుసా ?” అని వారిని అడుగుతాడు . దానికి వారు “తెలుసు , అది మృత్యువు ” అంటారు, ఎందుకంటే, నిశ్చయంగా దానిని వారు ముందే చూసి ఉన్నారు కనుక . అపుడు తిరిగి పిలుపు ఇవ్వబడుతుంది “ఓ నరకవాసులారా!”. దానితో వారు తమ మెడలను సారించి అతని వైపునకు జాగ్రత్తగా చూస్తారు . అతడు “ఇదేమిటో మీకు తెలుసా ?” అని వారిని అడుగుతాడు . దానికి వారు “తెలుసు , అది మృత్యువు ” అంటారు, ఎందుకంటే, నిశ్చయంగా దానిని వారు ముందే చూసి ఉన్నారు కనుక . అపుడు దానిని (గొర్రెపోతు రూపములో ఉన్న మృత్యువును) జిబహ్ చేయుట జరుగుతుంది. అపుడు ఆ పిలిచేవాడు ఇలా అంటాడు “ఓ స్వర్గవాసులారా ! మీకు ఇది (స్వర్గము) శాశ్వతము, మరియు (మీకు) మృత్యువు లేదు ; ఓ నరకవాసులారా! మీకు ఇది (నరకము) శాశ్వతము, మరియు మీకు మృత్యువు లేదు.” తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆయతును పఠించినారు “ {وَأَنْذِرْهُمْ يَوْمَ الحَسْرَةِ إِذْ قُضِيَ الأَمْرُ وَهُمْ فِي غَفْلَةٍ} (సూరహ్ మర్యం:39) (మరియు వారిని (రాబోయే) ఆ పశ్చాత్తాప పడవలసిన దినాన్ని గురించి హెచ్చరించు . అప్పుడు పరిణామం నిర్ణయించబడి ఉంటుంది . (ఇప్పుడైతే) వారు ఏమరుపాటులో పడి ఉన్నారు....”) అని ఇంతవరకు పఠించి “(అవును) ఈ ప్రాపంచిక జీవితములో పడి కొట్టుకు పోతున్నవారు ఏమరపాటులో పడి ఉన్నారు ” అన్నారు . తరువాత ఆ ఆయతు చివరి భాగము (وَهُمْ لاَ يُؤْمِنُونَ) (కావున వారు విశ్వసించడం లేదు) (సూరహ్ మర్యం:39) పఠించి పూర్తి చేసినారు .

[ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం - తీర్పు దినము నాడు మృత్యువు ఒక గొర్రెపోతు రూపములో ముందుకు తీసుకు రాబడుతుంది అని , అది నలుపు, తెలుపు రంగులలో ఉంటుంది - అని తెలియ జేస్తున్నారు . అపుడు “ఓ స్వర్గవాసులారా !” అను ఎలుగెత్తి పిలువ బడుతుంది . వారు తమ తలలు పైకెత్తి , మెడలను సారించి అటువైపునకు చూస్తారు . (ఆ పిలిచిన వాడు మృత్యువును చూపిస్తూ) “ఇదేమిటో మీకు తెలుసా ?” అని ప్రశ్నిస్తాడు . దానికి వారు “అవును, తెలుసు , అది మృత్యువు ” అంటారు, ఎందుకంటే వారు అందరూ దానిని (అంతకు ముందు) చూసినవారే, దానిని ఎరిగినవారే . అపుడు ఆ పిలిచేవాడు “ఓ నరకవాసులారా!” అని పిలుస్తాడు . వారు తమ తలలు పైకెత్తి , మెడలను సారించి అటువైపునకు చూస్తారు . అతడు “ఇదేమిటో మీకు తెలుసా ?” అని ప్రశ్నిస్తాడు . దానికి వారు “అవును, తెలుసు , అది మృత్యువు ” అంటారు, ఎందుకంటే వారు అందరూ దానిని (అంతకు ముందు) చూసినవారే, దానిని ఎరిగినవారే . అపుడు దానిని (మృత్యువును) జిబహ్ చేయడం జరుగుతుంది. ఆ పిలిచేవాడు ఎలుగెత్తి ఇలా అంటాడు “ఓ స్వర్గవాసులారా ! ఇది (ఈ స్వర్గ నివాసము) మీకు శాశ్వతం , శాశ్వతం , మీకింక చావు లేదు ; “ఓ నరకవాసులారా! ఇది (ఈ నరక నివాసము) మీకు శాశ్వతం , శాశ్వతం , మీకింక చావు లేదు ”. ఇది స్వర్గ నివాసుల శుభాలలో (అల్లాహ్ తరఫు

[illegible]) [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. “[illegible] [illegible] ([illegible]) [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. ([illegible]) [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible]”. [illegible] [illegible] – [illegible] [illegible] [illegible] ([illegible] [illegible] [illegible] [illegible] [illegible]) [illegible], [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ([illegible] [illegible]) [illegible] [illegible] [illegible] ([illegible] [illegible] [illegible] [illegible] [illegible]) [illegible] [illegible] [illegible], [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible].

https://sunnah.global/hadeeth/te/show/65035

النجاة الخيرية
ALNAJAT CHARITY
لجنة الدعوة الإلكترونية
EDC E-Da'wah Committee